సుందరం హోమ్

నమోదిత కార్యాలయం: నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600002.
కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600014.
శాఖ కార్యాలయం: ఇం.నెం.15-21-32/46 & 47 /2ఎఫ్, రెండవ అంతస్తు, ప్లాట్ నెం.46 మరియు 47 పార్ట్, సర్వే నెం.1092/ఎ, బాలాజినగర్, కూకట్‌పల్లి గ్రామం, బాలానగర్ మండలం, (కూకట్‌పల్లి మున్సిపాలిటి పరిధి)-500072.

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని అనుబంధం-IV మరియు రూల్ 8(1)తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద జారీ చేయబడినది

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **రుణగ్రహీత: శ్రీ శ్రీధర్ బాబు చీల, సహ-రుణగ్రహీత: శ్రీమతి విజయలక్ష్మి చీల** లకు సెక్షన్ 13(2) క్రింద **30-04-2024** తేదీగల **డిమాండ్ నోటీసు**ను జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా 30-04-2024 నాటికి **లోన్ అకౌంట్ నెంబర్: 60011672** క్రింద చెల్లించాల్సిన మరియు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ.11,54,317/- (పదకొండు లక్షల యాభై నాలుగు వేల మూడు వందల పదిహేడు రూపాయలు మాత్రమే)** + అసలు చెల్లింపు తేదీ వరకు భవిష్యత్ వడ్డీ + వ్యయాలు + ఇతర చార్జీలు కలిపి సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీత(లు) పైన తెలిపిన ప్రకారం మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత, SARFAESI చట్టంలోని రూల్ 8తో చదువబడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి అధీకృత అధికారి దిగువ వివరించబడిన ఆస్తిని **13-08-2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **13-08-2024** నాటికి **రూ. 11,79,161/- (పదకొండు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఒక వంద అరవై ఒక్క రూపాయలు మాత్రమే)** మరియు అసలు చెల్లింపు తేదీ వరకు భవిష్యత్ వడ్డీ, ఖర్చులు మరియు ఇతర చార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ఆస్తి షెడ్యూల్: తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, సబ్‌రిజిస్ట్రార్ ఉప్పల్ అధికార పరిధిలో, రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మండలం, బోడుప్పల్ గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద గల, ప్లింత్ ఏరియా 756 చ.అ.తో, 200 చ.గజాలలో 111.46 చ.మీటర్లకు సమానమైన 133.33 చ.గజాలు విస్తీర్ణం, సర్వే నెం.44లో ప్లాట్ నెం.25 దక్షిణ భాగంపై ఇల్లు యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం.25 ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం.24, తూర్పు: ప్లాట్ నెం.30, పడమర: 25 అ.వెడల్పు రోడ్, ఎస్ఆర్ఓ ఉప్పల్ టైటిల్ డీడ్ నెం. 11511/2012లో పూర్తిగా మరియు మరింత విపులముగా తెలియజేయబడినది.

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున,
అధీకృత అధికారి

తేది: 13-08-2024

గంజాయి స్వాధీనం ఇద్దరి అరెస్టు

బండ్లగూడ, ఆగస్టు 16: ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అత్తాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి వాహనం, రెండు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం ఉదయం అత్తాపూర్ పిల్లర్ నంబర్ 162 వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరిపై అనుమానం వచ్చి ఆపి.. తనిఖీ చేశారు. వాహనంలో రెండు కిలోల గంజాయి బయటపడింది. విచారణలో తాండూరు నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, నగరంలో ఎక్కువ ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్టు నిందితులు తెలిపారు. దీంతో వాహనం డ్రైవింగ్ చేస్తున్న షకీల్‌తో పాటు ఓ మహిళను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

64 చోరీలు.. మోస్ట్‌వాంటెడ్ అరెస్టు

రూ.25 లక్షల సొత్తు స్వాధీనం

చందానగర్ పీఎస్ పరిధిలో ఘటన

వివరాలు వెల్లడించిన డీసీపీ వినీత్

చోరీ సొత్తును పరిశీలిస్తున్న మాదాపూర్ డీసీపీ జి.వినీత్, ఇతర పోలీసు అధికారులు

శేరిలింగంపల్లి, ఆగస్టు 16: తాళం వేసి ఉన్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరిని చందానగర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.25 లక్షలు విలువజేసే 25 తులాల బంగారం, 400 గ్రాముల వెండి ఆభరణాలు, రెండు ద్విచక్ర వాహనాలు, రూ.29,750 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం గచ్చిబౌలిలోని కార్యాలయంలో మాదాపూర్ డీసీపీ జి.వినీత్ వివరాలను వెల్లడించారు. కర్ణాటకకు చెందిన దార్ల నెహేమియా అలియాస్ బ్రూస్లీ (27) పాత నేరస్తుడు. మేడ్చల్‌లో నివాసముంటూ.. సులభంగా డబ్బు సంపాదన కోసం దొంగతనాలను వృత్తిగా ఎంచుకున్నాడు. తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని పగటిపూట రెక్కీ నిర్వహించి.. రాత్రి సమయంలో చోరీలకు పాల్పడుతున్నాడు. గతంలో 53 చోరీలకు పాల్పడి పదిసార్లు అరెస్టయి.. జైలుకు కూడా వెళ్లొచ్చాడు. మే 2న జైలు నుంచి విడుదలైన నెహేమియా మరో 11 చోరీలు చేశాడు. ఇదిలా ఉండగా.. చందానగర్ పరిధిలోని గౌతమి నగర్‌లో నివాసముండే బీహెచ్ఈఎల్ రిటైర్డ్ ఉద్యోగి వెంకటేశ్వరరావు ఇంట్లో ఈ నెల 10న చోరీకి పాల్పడ్డాడు. ఆ రోజు వెంకటేశ్వరరావు ఇంటి తాళం వేసి తన కుటుంబ సభ్యులను ఎయిర్‌పోర్టుకు తీసుకెళ్లాడు. ఈ సమయంలోనే నెహేమియా మేడ్చల్‌కు చెందిన తన స్నేహితులు నగేశ్‌తో పాటు మరో వ్యక్తితో కలిసి ఇంటి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డాడు. 11న ఉదయం ఇంటికి వచ్చిన వెంకటేశ్వరరావు చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులు నెహేమియా, నగేశ్‌గా గుర్తించి అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.25 లక్షలు విలువైన 25 తులాల బంగారు, 400 గ్రాముల వెండి ఆభరణాలు, రెండు ద్విచక్రవాహనాలు, రూ.29,750 నగదును పోలీసు స్వాధీనం చేసుకున్నారు.

64 కేసుల్లో నిందితుడు..

చోరీ కేసులో పట్టుబడ్డ ప్రధాన నిందితుడు నెహేమియా మొత్తం 64 కేసుల్లో నిందితుడని మాదాపూర్ డీసీపీ వినీత్ పేర్కొన్నారు. సైబరాబాద్ పరిధిలో 17, హైదరాబాద్ 12, రాచకొండ 6, కర్ణాటకలో 7, ఆంధ్రప్రదేశ్‌లో 9, సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు చోరీలకు పాల్పడి.. జైలుకు వెళ్లాడని డీసీపీ తెలిపారు జైలు నుంచి విడుదలైన తర్వాత 3 నెలల వ్యవధిలోనే మరో 11 చోరీలు చేశాడని, మూడు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక పోలీసులకు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అని తెలిపారు. నెహేమియాపై సైబరాబాద్‌లో పీడీ యాక్టు నమోదు చేయనున్నట్లు డీసీపీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాదాపూర్ ఏడీసీపీ జయరాం, మియాపూర్ ఏసీపీ నర్సింహారావు, ఏసీపీ శ్రీకాంత్, చందానగర్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

ట్రేడింగ్ పేరుతో.. రూ.35 లక్షలు టోకరా

సిటీబ్యూరో, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): వాట్సాప్ గ్రూప్‌తో 69 ఏండ్ల వ్యాపారిని ఆకర్షించిన సైబర్‌నేరగాళ్లు.. ట్రేడింగ్ పేరుతో రూ.35.36 లక్షలు కాజేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బాధితుడి వాట్సాప్ నంబర్‌ను 'బి-9హెచ్ఎఫ్‌సీ సెక్యూరిటీ' పేరుతో ఉన్న గ్రూప్‌లో యాడ్ చేశారు. అందులో 159 మంది సభ్యులు ఉన్నారు. ఆ సభ్యులంతా.. తాము ట్రేడింగ్ చేసిన స్టాక్స్‌లో మంచి లాభాలొచ్చాయంటూ చెప్పుకుంటున్నారు. బాధితుడు వారి మాటలు నిజమని నమ్మాడు. మొదట ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌పై రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటూ ఒక లింక్ పంపించి.. అప్లికేషన్ డౌన్‌లోడ్ చేయించారు. ఆ తరువాత మీకు నమ్మకం వచ్చేంత వరకు చూడండి, నమ్మకం కుదిరితేనే ట్రేడింగ్ చేయమంటూ నేరగాళ్లు సూచించారు. మొదట లాభాలు ఇచ్చిన సైబర్‌నేరగాళ్లు.. ఆ తరువాత ఎక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టిస్తూ, స్క్రీన్‌పై లాభాలు చూపించారు. అయితే, స్క్రీన్‌పై కనిపించిన లాభాలను విత్ డ్రా చేసుకునే వీలులే కుండా చేశారు. 30 శాతం కమీషన్ ఇస్తేనే స్క్రీన్‌పై కనిపించే లాభాలు విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంటుందని నేరగాళ్లు సూచించారు. కమీషన్ పట్టుకొని మిగతా డబ్బులు ఇవ్వాలంటూ బాధితుడు కోరగా.. సైబర్‌నేరగాళ్లు తిరస్కరించారు. అప్పటికే రూ.35,36,526 ట్రేడింగ్‌లో పెట్టిన బాధితుడిని మరింతగా పెట్టుబడి పెట్టాలంటూ నేరగాళ్లు ఒత్తిడి చేశారు. ఇదంతా మోసమని గుర్తించిన బాధితుడు సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

HDFC BANK We understand your world

HDFC బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: HDFC బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి-400013
శాఖ కార్యాలయం: బ్యాంక్ హౌస్, నెం.6-3-246 మరియు 6-3-244/A, 6వ అంతస్తు, రొక్సానా పల్లాడియం, రోడ్ నం.1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద

దిగువ వారికి,

1) **మెడిపల్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహించు దాని యజమాని: పి.నరేందర్,** ఇం.నెం. 12-10-664/6/1, రోడ్ నెం.1, ఇందిరానగర్, వారాసిగూడ, ఆర్ట్స్ కాలేజ్ దగ్గర, సికింద్రాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500061.
2) **పగిడెపల్లి నరేందర్ తండ్రి వెంకన్న పగిడెపల్లి,** మెడిపల్ ట్రేడర్స్ యజమాని, ఇం.నెం.12-10-664/6/1, రోడ్ నెం.1, ఇందిరానగర్, వారాసిగూడ, ఆర్ట్స్ కాలేజ్ దగ్గర, సికింద్రాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500061 మరియు **పగిడెపల్లి నరేందర్ తండ్రి వెంకన్న పగిడెపల్లి,** నెం.12-11-1448/2, బొద్దనగర్, రామాలయం గుడి ప్రక్కన, వారాసిగూడ, సికింద్రాబాద్, తెలంగాణ-500061.
3) **వెంకన్న పగిడెపల్లి తండ్రి వీరయ్య పగిడెపల్లి,** నెం.12-11-1448/2, బొద్దనగర్, రామాలయం గుడి ప్రక్కన, వారాసిగూడ, సికింద్రాబాద్, తెలంగాణ-500061.
4) **పగిడెపల్లి సురేందర్ తండ్రి వెంకన్న పగిడెపల్లి,** నెం.12-11-1448/2, బొద్దనగర్, రామాలయం గుడి ప్రక్కన, వారాసిగూడ, సికింద్రాబాద్, తెలంగాణ-500061.

డియర్ సర్/ మేడమ్,

HDFC బ్యాంక్ లిమిటెడ్, సికింద్రాబాద్ శాఖచే మీకు మంజూరు చేసిన ప్రాపర్టీ అకౌంట్ నం.85374613 తేదీ: 22.04.2021కి సంబంధించి లోన్ నిమిత్తం భవిష్యత్ వడ్డీతో 27.07.2024 నాటికి బ్యాంక్‌కు **రూ.8,60,538/- (ఎనిమిది లక్షల అరవై వేల ఐదు వందల ముప్పై, ఎనిమిది రూపాయలు మాత్రమే)ల** మొత్తం బకాయి ఉన్నది. మేము పలుసార్లు అభ్యర్థనలు చేసినప్పటికీ, మీ ఖాతాలో బకాయి మొత్తం నిమిత్తం మీరు ఎటువంటి మొత్తాన్ని చెల్లించలేదు, అది బ్యాంక్ బకాయిలు తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైన కారణంగా RBI మార్గదర్శకాల ప్రకారం NPA ఖాతాగా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్‌లోని నిబంధనలకు అనుగుణంగా **HDFC బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి తన అధికారాలు వినియోగించుకుంటూ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలతో సదరు రుణ మొత్తం **రూ.8,60,538/- (ఎనిమిది లక్షల అరవై వేల ఐదు వందల ముప్పై, ఎనిమిది రూపాయలు మాత్రమే)**ను చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ పైన తెలిపిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 31.07.2024 తేదీగల నోటీసును జారీచేసారు. విఫలమైనచో దిగువ షెడ్యూల్ ఆస్తిపై బ్యాంక్ పేరున మీరు కల్పించిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో సహా పై చట్టంలో సెక్షన్ 13(4) క్రింద వివరించిన అన్ని లేదా ఏవేని హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది.

స్థిరాస్తి షెడ్యూల్: 1) బొద్దనగర్ ఆర్ట్స్ కాలేజ్ ఎదురుగా, రైల్వే స్టాప్ జమిస్తాన్‌పూర్, సికింద్రాబాద్, తెలంగాణ వద్ద గల, 150 చ.గజాలు లేదా 125.4 చ.మీటర్లు విస్తీర్ణం, సర్వే నెం.168లో ప్లాట్ నెం.79లో ఇం.నెం.12-11-1448/2 కలిగిన ఇల్లు యావత్తు యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ ద్వారా తనఖా చేయబడినది. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం.79లో విక్రయదారుల మిగిలిన పోర్షన్, దక్షిణం: ప్లాట్ నెం.80లో ఇల్లు, తూర్పు: 30 అ.వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం.105లో ఇల్లు.

మీరు వాస్తవంగా నివసిస్తున్న/ వ్యాపారం నిర్వహిస్తున్న/ స్వప్రయోజన పనులు నిర్వహించే చిరునామాలో మీకు పంపిన 31.07.2024 తేదీగల నోటీసు ''అందజేయబడకుండా'' వాపసు వచ్చినందున ఈ నోటీసు ప్రచురించుట మాకు తప్పనిసరి అయినది. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీరు ఇందుమూలంగా కోరబడుతున్నారు. విఫలమైనచో పై చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది. పై చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా మీరు బదిలీచేయరాదని కూడా మీకు తెలియజేయడమైనది.

ప్రదేశం: సికింద్రాబాద్ **సం/- అధీకృత అధికారి**
తేది: 16.08.2024 **HDFC బ్యాంక్ లిమిటెడ్**

అవిటి కుమారుడిని వదిలేయమన్న భర్త

కుదరదని భర్త ఇంటి ఎదుట భార్య నిరసన

అత్తారింటి ముందు నిరసన తెలుపుతున్న అలేఖ్య

బండ్లగూడ, ఆగస్టు 16: అవిటి కుమారుడిని వదిలేయాలని ఇంటి నుంచి భర్త గెంటివేయగా.. బాబును విడిచిపెట్టే ప్రసక్తే లేదంటూ తేల్చి చెప్పిన భార్య.. అత్తారింటి ఎదుట నిరసనకు దిగింది. ఈ ఘటన శుక్రవారం రాజేంద్రనగర్ పీఎస్ పరిధిలోని చైతన్య విలాస్‌లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఫతేనగర్ నివాసి అలేఖ్య వివాహం తొమ్మిదేండ్ల కిందట హైదర్‌గూడకు చెందిన ఉదయ్ భాస్కర్‌తో జరిగింది. వీరికి ఒక కుమారుడు. ఆ బాలుడు అవిటి వాడు కావడంతో భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి. పెద్దల మధ్య రాజీ కుదిర్చినప్పటికీ భర్తలో మార్పు రాలేదు. విడాకులను కోరుతూ అతడు కోర్టును కూడా ఆశ్రయించాడు. ఇదిలా ఉండగా.. శుక్రవారం అలేఖ్య తన కుటుంబ సభ్యులతో కలిసి భర్త ఉదయ్ భాస్కర్ ఇంటి ఎదుట ధర్నాకు దిగింది. ఈ సందర్భంగా అలేఖ్య మీడియాతో మాట్లాడుతూ.. అవిటివాడైన కుమారుడిని వదిలేసి వస్తేనే.. తన భర్త ఇంట్లోకి అనుమతిస్తాడట.. లేదంటే రావద్దంటున్నాడని కన్నీరుమున్నీరై విలపించింది. కుమారుడిని వదిలి ఉండలేనని, భర్త ఒప్పుకోవడంలేదని తెలిపింది. దీంతో ఆందోళనకు దిగానని.. తనకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని చెప్పింది.

హైకోర్టు అక్షింతలు వేసినా..

చెరువుల బఫర్ జోన్లపై దృష్టిపెట్టని హెచ్ఎండీఏ

సిటీబ్యూరో, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): లేక్ సిటీగా గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరం.. మానవ తప్పిదాలు, అధికారుల నిర్లక్ష్యం, కబ్జాకోరుల చర్యలతో తన ఖ్యాతిని కోల్పోతున్నది. బఫర్ జోన్ హద్దులను చెరిపేసి ఆక్రమణలు జరుగుతుండటంతో చెరువులు తమ స్వరూపాన్ని కోల్పోతున్నాయి. కనీసం బఫర్, ఎఫ్‌టీఎల్ జోన్లను కూడా నిర్ధారించకుండా అధికారులు నిర్లక్ష్యం చేయడంతో తటాకాలు భూమిలో కలిసిపోతున్నాయి. ఈ క్రమంలో పలువురు పర్యావరణవేత్తలు, సామాజిక కార్యకర్తలు చెరువులను రక్షించండి మహాప్రభో.. అంటూ హైకోర్టును ఆశ్రయించారు. స్పందించిన న్యాయస్థానం హెచ్ఎండీఏ పరిధిలోని చెరువుల స్థితిగతులపై అధికారులను ప్రశ్నించింది. మొత్తం చెరువులెన్నీ, ఎన్ని చెరువులకు సరైన హద్దులు ఉన్నాయి, వాస్తవ ఫుల్ ట్యాంక్ లెవల్ ఎంత..? ఇప్పుడు ఎంత మేర చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ఉన్నాయంటూ.. ప్రశ్నిస్తూ మూడు నెలల్లో బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ హద్దులను సరిచేయాలంటూ హెచ్ఎండీఏను ఆదేశించింది. మూడు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలని, సమగ్రమైన నివేదికతో నవంబర్‌లో జరిగే విచారణ రోజున సమాచారం అందించాలంటూ అక్షింతలు వేసింది. కానీ, ఇప్పటి వరకు హెచ్ఎండీఏ లేక్ విభాగం ఆ దిశగా కార్యాచరణ రూపొందించలేదు. ఏడు జిల్లాల పరిధిలో విస్తరించిన హెచ్ఎండీఏ 3,532లకు పైగా చెరువులు, కుంటలతో వాటర్ బాడీస్ కలిగి ఉంది. వీటి పర్యవేక్షణ, నిర్వహణ, పరిరక్షణ, ఆధునీకరణ కార్యకలాపాలను ఆ సంస్థనే చేపడుతుండగా.. చెరువు హద్దులను కాపాడటం కూడా హెచ్ఎండీఏదే బాధ్యత. అయితే, ఇప్పటి వరకు 2,525 చెరువులకు మాత్రమే ప్రాథమికంగా హద్దులను ఖరారు చేసింది. 230 చెరువులకు మాత్రమే బఫర్ జోన్ ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరిగినట్లు తేలింది. ఈ క్రమంలో చెరువులను పరిరక్షించడంలో కీలకమైన బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ ఎందుకు ఖరారు చేయాలేదని హెచ్ఎండీఏను ప్రశ్నించి, 3 మూడు నెలల్లో మిగిలిన 1000 చెరువులకు హద్దులను నిర్ధారించాలని హైకోర్టు స్పష్టం చేసింది. కానీ, హెచ్ఎండీఏ అధికారులు ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. కనీసం చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్న ఆక్రమణల లెక్కలను వెలికి తీయలేదని తెలుస్తోంది.

ఇరానీ గ్యాంగ్ సూడో పోలీస్ అరెస్ట్

సిటీబ్యూరో, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): పోలీసునంటూ అమాయకులను బెదిరిస్తూ దొంగతనాలు, దోపిడీలకు పాల్పడుతున్న ఇరానీ గ్యాంగ్ సభ్యుడిని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. డీసీపీ సుధీంద్ర కథనం ప్రకారం.. కర్ణాటక, బీదర్‌లోని ఇరానీ గల్లీకి చెందిన జాఫర్ అలీ అలియాస్ లంబు పాత నేరస్తుడు. హైదరాబాద్‌లో వ్యాపారాలు ఎక్కువ జరిగే ప్రాంతాల్లో తిరుగుతుంటాడు. ఒంటరిగా డబ్బులతో వెళ్లే వారిని ఆపి.. తాను పోలీసునంటూ చెప్పుకుంటాడు. నకిలీ ఐడీ కార్డును చూపిస్తూ తనిఖీ చేయాలంటూ బెదిరించి, బాధితులను దోచుకుంటాడు. ఇలా.. బేగంబజార్, సుల్తాన్‌బజార్, కుల్సుంపుర, లంగర్‌హౌస్ ప్రాంతాల్లో పలువురిని మోసం చేయడంతో సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగారు. సీసీ కెమెరాలను పరిశీలించి.. నిందితుడు ఇరానీ గ్యాంగ్ సభ్యుడని గుర్తించి పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి రూ. 95 వేల నగదు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన నకిలీ పోలీస్ ఐడీ కార్డు, తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

నిలిచి ఉన్న బస్సులే టార్గెట్

ప్రయాణికుల ఆభరణాలు చోరీ

పాత నేరస్తుడిని అరెస్టు చేసిన అఫ్జల్‌గంజ్ పోలీసులు

సుల్తాన్‌బజార్,ఆగస్టు 16: నిలిచి ఉన్న బస్సులను లక్ష్యంగా చేసుకొని.. ప్రయాణికుల బ్యాగుల్లో ఉన్న బంగారు ఆభరణాలను దొంగిలిస్తున్న ఓ పాత నేరుస్తుడిని అఫ్జల్‌గంజ్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి పది లక్షల విలువజేసే 15 తులాల బంగారం, 22 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బి.బాలస్వామి, అదనపు డీసీపీ జె. నర్సయ్య, సుల్తాన్‌బజార్ డివిజన్ ఏసీపీ శంకర్, అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ లింగేశ్వర్‌రావు, డీఐ మధుకుమార్, డీఎస్ఐ రామకిషన్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు చెందిన కంది సంపత్‌రెడ్డి (48) రియల్ ఎస్టేట్ వ్యాపారి. కొంత కాలంగా అల్వాల్, బొల్లారం ప్రాంతంలో భార్యతో కలిసి ఉంటూ.. నిలిచి ఉన్న బస్సుల్లోని ప్రయాణికుల లగేజీ, బ్యాగుల్లో భద్రపరిచిన వెండి, బంగారు ఆభరణాలను దొంగిలిస్తున్నాడు. వాటిని విక్రయించగా వచ్చిన డబ్బుతో జీవనం సాగిస్తున్నాడు. గతేడాది కూడా ఇదే తరహా నేరాలు చేశాడని తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ నెల 5న ఎంజీబీఎస్ నుంచి ఆర్టీసీ బస్సులో గోదావరిఖని వెళ్లేందుకు సరిత తన సోదరుడు శ్రీకాంత్‌తో కలిసి వచ్చింది. బస్సులో తన లగేజీ పెట్టి.. సోదరుడితో మాట్లాడేందుకు బస్సు దిగి.. కొద్ది సేపటి తర్వాత తిరిగి బస్సు ఎక్కింది. బస్సులో ప్రయాణించిన ఆమె ఇంటికి చేరుకుంది. ఆ తర్వాత తన బ్యాగును చూసుకోగా.. ఆభరణాలు కనిపించలేదు. సోదరుడితో కలిసి అఫ్జల్‌గంజ్ పీఎస్‌కు వచ్చిన ఆమె.. పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న డీఐ మధుకుమార్, డీఎస్ఐ రామకిషన్, క్రైం సిబ్బందితో కలిసి ఎంజీబీఎస్‌లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. బాధితురాలు ప్రయాణించిన బస్సులో ఉన్న సీసీటీవీ కెమెరాను పరిశీలించగా.. ఓ వ్యక్తి అనుమానాస్పదంగా బస్సు ఎక్కి.. బాధితురాలు బ్యాగులో దాచిన బంగారు ఆభరణాలను దొంగిలించి, బస్సు దిగి వెళ్లినట్లు గుర్తించారు. పాత నేరస్తుడు సంపత్‌రెడ్డిగా గుర్తించిన పోలీసులు.. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా.. నేరం అంగీకరించాడు. మరో రెండు కేసులను ఛేదించిన పోలీసులు.. మూడు కేసుల్లో నిందితుడి వద్దనుంచి సుమారు రూ. 10 లక్షల విలువజేసే 15 తులాల బంగారం, 22 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్, డీఐ, డీఎస్ఐ, క్రైం సిబ్బందిని డీసీపీ అదనపు డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో క్రైం సిబ్బంది యాసిన్ షరీఫ్, శ్రీకాంత్, ఎండీ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

★**మంచి రన్నింగ్‌లో ఉన్న Biscuits** Chikki హోల్‌సేల్ బిజినెస్ చేయడానికి Investment Partner కావలెను. 8106734546.
NT-331717

PACKERS & MOVERS

★**Sri Sai Packers & Movers Local and all over India,** Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-325893

PEST CONTROL

★**ARG పెస్ట్ కంట్రోల్, సల్వీస్, చెదలు 2BHK** 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుక